# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఆదివారం 12 మే 2024 02 పేజీలు


## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ఎల్లారెడ్డి ,11 మే ,సూర్య మేజర్ న్యూస్**

ఎల్లాడి నియోజకవర్గంలో స్థానిక జీవధాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు అనంతరం ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్ తో మాట్లాడారు డిస్టిబ్యూషన్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు తాసిల్దార్ మహేందర్ కుమార్ . రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అడుగడుగునా నిలదీయాలి

**- టిఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్**



**రామారెడ్డి , మే 11 , సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు అడగడున రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని టీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు. ఎంపీ ఎన్నికలలో బాగంగా కాలభైరవ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. అనంతరం రామారెడ్డి మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణలో రోడ్ షోలో మాట్లాడుతూ ,మహిళల ఓట్లు అడిగే వారిని అడుగడుగునా నిలదీయాలని అన్నారు. డాక్టర్ బాబా అంబేద్కర్ ప్రతిపాదించిన ఓటు అనే వజ్రాయుధం అందరూ వినియోగించుకోవలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 2500 భృతి ఇస్తామని కాలయాపన చేస్తూ కాలం వెళ్లాదీస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు టిఆర్ఎస్ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పథకాలు ప్రవేశపెట్టి సబ్బం డవర్గాలను ఆదుకున్నదని గుర్తు చేశారు . ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్రంలో గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ లు నెరవేర్చక కాలయాపన చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంతో పాటు రామారెడ్డి మండల అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో నెరవేర్చని హామీలు ఇచ్చి గద్దెనెక్కి రాష్ట్రంలో కల్లిబొల్లి మాటలు చెప్పి, మాయమాటలు చెప్పి ,హామీలు నెరవేర్చక! కాలయాపన చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. రామారెడ్డి మండలంలో టిఆర్ఎస్ హయాంలో డ్రైనేజీ ,మోషంపూర్ – ఉప్పల్వాయి రోడ్డు సంబందీత పనుల నిధులు అమలు చేశామని , దమ్మ్ముంటే ఈ పనులు చేసి రాష్ట్ర ప్రభుత్వం తమ నిజ స్వరూపం ఏమిటో చూపిం చాలని సవాల్ విసిరారు. కార్యకర్తలు భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్ ఎంపీపీ దశరథ్ రెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సిఐ ఈ ఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ పోన్స్ ను బాధితులకు అంద చేసిన సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్

### - ఖరీదైన మొబైల్స్ పై నిర్లక్ష్యం వీడండి.. యువతకు హితవు




**ఎల్లారెడ్డి. 11 మే సూర్య మేజర్ న్యూస్.**



సీ ఐ ఈ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను శనివారం బాధితులకు అందించినట్లు ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ తెలిపారు ఆయన మాట్లాడుతూ, ఖరీదైన మొబైల్స్ పై నిర్లక్ష్యం వీడండి మీ మొబైల్ ఫోన్స్ ను మీరే కాపాడంకోలేకపోతే సమాజంలో జరిగే దోపిడిని ఎలా కాపాడుతారని యువతకు హితవు పలికారు.ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ అడవి లింగాల గ్రామానికి నరేందర్ రెడ్డి,27/5/24 అలాగే మెదక్ జిల్లాలోని బాచపల్లి మండలానికి చెందిన ముదావత్ బాబు చెందిన 2/03/2024 అలాగే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం చెందిన మంగలి ప్రవీణ్ 5/04/2024 ల ఆయా మొబైల్స్ ను పోగొట్టుకున్నారని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు దాంతో ఎల్లారెడ్డి పోలీసులు సి ఐ ఈ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫిర్యాదుదారులకు వారి వారి మొబైల్స్ పొన్లను శనివారం అందించామని తెలిపారు.అనంతరంసబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ మాట్లాడుతూ ప్రజలు కూడా ఎలాగూ పోయాక పోలీసులు వెతికి పెడతారు కదా, అని నిర్లక్ష్యం వహించకుండా మొబైల్ ఫోన్ల విషయం లో జాగ్రత గా వుండాలని పలు సూచనలు చేశారు ఫోన్లో విలువైన సమాచారం ఉంటుందని కనుక ఫోన్ పోగొట్టుకునేంత నిర్లక్ష్యం వీడి జాగ్రత్తగా ఫోన్లు కాపాడుకోవాలని తెలిపారు.

### నిజంసాగర్ బ్యాక్ వాటర్లో

## గుర్తు తెలియని శవం లభ్యం

**ఎల్లారెడ్డి రూరల్, 11 మే సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామ శివారు ప్రాంతమైన నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం శని వారం నీటి మీద తేలిందని పోలీసులు తెలిపారు ఎల్లారెడ్డి పోలీసుల వివరాల ప్రకారం మృతి చెందిన వ్యక్తి వయసు 40-45 సంవత్సరాలు వుంటాయని మృతుడు ధరించిన. బ్లూ కలర్ షర్ట్, చెక్స్ లుంగీ కలడని అన్నారు.చుట్టూ పక్కల గ్రామాల నుండి ఎవరైనా కనిపించకుంటే ఎవరైనా మిస్ అయిన వాళ్ళు ఉంటే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ సంప్రదించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ మీ గ్రామాలలో ఇట్టి మృత దేహాన్ని ఎవరైనా గుర్తు పట్టిన గానీ స్థానిక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని తెలిపారు.



## రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో అకస్మాత్తుగా కురుస్తున్న బారి వర్షం కు అన్న దాతల వెతలు

### - అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు సెంటర్ల వద్ద తడుస్తున్న వరి ధాన్యం కుప్పలు - లారీల జాప్యంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు

**ఎల్లారెడ్డి,11మే సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల పరిధిలోగత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు. రైతులు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం తడిసి ముద్దవుతున్నాయి. రైతులు పండించిన రెక్కల కష్టం కళ్ళముందే కొట్టుకుపోతుంటే అన్నదాతలు అగమ్య గోచరంలో పడిపోయారు. ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం నుండి పూట ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో వర్షం



కురుస్తోంది అలాగే శనివారం సాయంత్రం కూడా ఒక్కసారి వాతావరణం చల్లబడి ఆకస్మికంగా భారీ వర్షం కురిసింది. దాంతో అన్నదాతలు ఆరబోసిన వడ్లు భారీ వర్షానికి తడిసిపోయాయి. దానితో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యం తడిసిపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో గత రెండు రోజులుగా తూకం వేసిన ధాన్యం బస్తాలు సరైన సమయంలో లారీలు రాకపోవడంతో దాన్యం బస్తాలు కూడా తడిసిపోయాయని రైతులువాపోయారు. అకాల వర్షంతో అన్నదాతకు కష్టాలు మొదలయ్యాయి ధాన్యం రాశుల కింద నుంచి వరదలు పోవడంతో అన్నదాతల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది ఉరుముల మెరుపులతో కూడిన వర్షం పడటంతో మండలంలో వరి ధాన్యం తడిసిపోయాయని పలువు రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నదాతలు సూచిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన లారీల కొరత ఉందని చెప్పి తప్పించుకుంటున్నారు. అధికారులు అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టడం వలన అన్నదాతలకు ఆదుకునే అధికారి లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నారు. తూకం వేసిన వరి ధాన్యం బస్తాలు వందలకొద్దీ ఉండడం ఒకవైపు ఎండకు ఆరబోసిన ధాన్యం ఒకవైపు కుప్పలు కుప్పలుగా పోసి ఉంచిన అన్నదాతలకు లారీలో రాకపోవడంతో నిరాశతో రోజులారీల కోసం ఎదురుచూస్తున్నారు ఇలా అకస్మాత్తుగా సాయంత్రం వేళ వర్షాలు పడడం ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం పడడంతో అన్నదాతలకు ఏం చేయాలో పాలు పోవడం లేదు అధికారులు లారీలను తీసుకురావడంలో విఫలం చెందుతున్నట్లు అన్నదాతలు అంటున్నారు. వారి గోడును పట్టించుకునే నాధుడే లేక పోవడంతో వారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిమగ్నమైన అధికారులు అన్నదాతలను పట్టించుకోవడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల దీనస్థితికి కారణం అధికారులదని వారంటున్నారు. ధాన్యాన్ని ఆరబోసి నెల రోజులు కావస్తున్న లారీలు రాకపోవడంలో అధికారుల తప్పిదం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని తెలుస్తోంది. లారీల యజమానులు సంచికి రెండు నుంచి నాలుగు రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు సెంటర్లలో ఉన్న వరి ధాన్యాన్ని తొందరగా తూకం చేసి రైస్ మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు.వరి ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ తొందరగా జరగాలని అదనపు కలెక్టర్ మార చంద్రమోహన్ ఆదేశాలు జారీ చేసిన కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతలు ఆగమైపోతున్నారు. ఇప్పటికైనా అధికారి యంత్రాంగం ముందుకు కదిలి లారీలను తొందరగా పంపించాలని రైతులకు బాసటగా నిలవాలని కోరుతున్నారు.



## అత్తతో గొడవపడి కోడలు అదృశ్యం

**ఎల్లారెడ్డి 11 మే సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలం లోని రుద్రారం గ్రామంలో,అత్త కోడలు గొడవ పడి కోడలు ఇంటినుండి అదృశ్యం అయిన సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే వడ్ల పద్మ ,సాయిలు సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు గ్రామానికి చెందిన వీరికి ఒక కూతురు ఒక కొడుకు ఇద్దరు సంతానం కాగా కూతురు వడ్ల సంధ్యను ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కమ్మరి ప్రశాంత్ 23 తో వివాహం జరిపించారు వీరికి ఒక బాబు శుక్ర వారం అత్త లక్ష్మితో కోడలు సంధ్య గొడవ పడి కనిపించకుండా పోవడంతో ఈ సమాచారాన్ని కమ్మరి సంధ్య తల్లిదండ్రులకు ఫోన్లో తెలియజేయడంతో వచ్చి వెతికి చుట్టుపక్కల వారి విచారించగా శుక్రవారం 12 గంటలకు వడ్ల సంధ్య తన కుమారుడు చైతన్య 15 నెలల బాబు ను తీసుకొని ఇంటి నుంచి అదృష్టమైనట్లు తెలిసింది దాంతో ఆమె ఇంటి నుండి వెళ్లేటప్పుడు చీరతో ఎరుపు రంగు జాకెట్ ధరించి ఉందని ఎత్తు అయిదు అడుగుల రెండు అంగుళాలు ఉంటుందని ఆమె తెలుగు చక్కగా మాట్లాడుతుందని ఆమె వద్ద మొబైల్ ఫోను లేదని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో తెలియజేసినట్లు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు

**బిక్కనూర్ మే 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏలుగు రమేష్ తను అనుచరులతో కలసి ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మీనా దుర్గ బాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశ సంపదను బడా బాబులకు దోచిపెడుతున్న మోడీ నీగద్దె దించాలి

### - 16 లక్షల కోట్ల రూపాయలు బడా బాబుల రుణాలు మాఫీ ఏ ఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ

**కామారెడ్డి బ్యూరో , మే 11 సూర్య మేజర్ న్యూస్ :**

దేశ సంపదను బడా బాబులకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీని గద్దె దించాలని ప్రజలకు పిలిపించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏ సి సి జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ రోడ్ షో నిర్వహించారు. రోడ్డు షో లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ లు కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జేబీఎన్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ బడా బాబులకు చెందిన 16 లక్షల కోట్ల రూపాయలు రుణాలను మాఫీ చేసిన మోడీని ప్రజలందరూ కలిసి గద్దె దించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .పేద రైతులకు ఆదుకోవడంలో మోడీ సర్కార్ విఫలమైందన్నారు. కలలో కాంగ్రెస్ గెలవాలని ఆమె పిలుపునిచ్చారు .ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు కూలి పెంచడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ అకౌంట్ లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు తెలంగాణ నుంచి దేశంలో మార్పు మొదలైందని ఆమె తెలిపారు ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని రాజ్యాంగం రద్దుచేసే కుట్రను మోదీ పాల్పడుతున్నారని వెంటనే ప్రజలు మేలుకోవాలని ఆమె కోరారు కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు జరుగుతుందని ఆమె సూచించారు .సత్యంపై ఆధారపడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల మధ్యల బీజేపీ కొట్లాట పెడుతుందని ఆమె ధ్వజమెత్తారు. ఎన్నికలతో బిజెపి పని కథమైందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదరం రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ,జైరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్,, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ,జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వివరాల ఇంచార్జ్ దీప దాస్ మున్షి, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం హిందూప్రియా,, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.